www.vishalabharati.com
epaper:vishalabharati.com
శుక్రవారం, హైదరాబాద్
08 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## సర్వాయి పాపన్న జీవితం ఆదర్శనీయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వెలిమలలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ
- శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

3



## తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్

దేశంలోనే తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ అవతరించిందని, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమపథకాలు దేశంలో ఎక్కడా లేవని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.

4



## ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి
- 'వాడ వాడకు కాంగ్రెస్.. గడప గడపకు జేపీఆర్'
- నాగోల్‌చౌరస్తా నుంచి ప్రజా చైతన్య యాత్ర షురూ

5



# రాహుల్ యాత్ర దేశాన్ని ఐక్యం చేసింది

## పేదల పార్టీ కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయం

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

### భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తి సందర్భంగా కాంగ్రెస్ సంబరాలు.

**షాద్ నగర్,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దేశాన్ని ఐక్యం చేసిందని,దేశాన్ని సంఘటితం చేయడంలో రాహుల్ యాత్ర సఫలం అయిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కె.చెన్నయ్య ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ అడుగు దేశాన్ని ఐక్యం చేసిందని,దేశంలోని పేదలకు భరోసా ఇచ్చిందని, మధ్యతరగతికి నమ్మకాన్ని ఇచ్చిందన్నారు.దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ మనుషుల మధ్య, ప్రాంతాల మధ్య వైశమ్యాలు సృష్టించి చిచ్చు పెడుతోందని, ప్రాంతాలను మనుషులను కర్కశంగా విడదీస్తోందని అందుకే అందరిని ఏకం చేసే విధంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జూడో పాదయాత్ర నిర్వహించారని అన్నారు.ఈ యాత్రతో కాంగ్రెస్ శ్రేణుల్లో రాహుల్ నూతనోత్సాహాన్ని నింపారని,రాహుల్ గాంధీ చరిష్మా జీర్ణించుకోలేక కేంద్రప్రభుత్వం పార్లమెంటు సభ్యత్వాన్ని తొలగించిందని చివరకు న్యాయమే గెలిచిందని ఆయన అన్నారు.కేంద్ర,రాష్ట్ర విధానాలను ఎండగట్టి పేదల పార్టీ కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడంఖాయమని శంకర్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివర్గాలకు చేసిన నష్టాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక భర్తీ చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు బాబర్ ఖాన్, రఘు, చెన్నయ్య, చల్లా శ్రీకాంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బాలరాజు గౌడ్, గూడ వీరేశం, ఎర్రోళ్ల జగన్, సుదర్శన్, జంగ నరసింహయాదవ్, రాజు, శ్రీధర్ రెడ్డి,రావుల పెంటయ్య, రూప్లా నాయక్, నరసింహారెడ్డి, ముబారక్ ఖాన్, సయ్యద్ ఖదీర్, అలీం, భాస్కర్ గౌడ్, గంగనమోని సత్తయ్య, రాజునాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



## షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

### జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మోటె శ్రీనివాస్

**షాద్ నగర్, విశాలభారతి:** గత 35 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీయే ప్రాణంగా పనిచేస్తున్న తనకు షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మోటె శ్రీనివాస్ అధిష్టానంను కోరారు. గురువారం హైదరాబాద్ లోని పార్టీ కార్య

..మిగతా |2| లో



2

## బీజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.రాజు

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
శుక్రవారం,
08 సెప్టెంబర్ 2023
హైదరాబాద్


# బీజెపి,బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి

**షాద్ నగర్,విశాలభారతి:** బిజెపి,బీఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేకవిధానాలను ఎండ గడుదామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.రాజు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి, రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలంటూ సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు గురువారం షాద్ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో జెండాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. రాజు, మండల నాయకులు శ్రీను నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్యాస్ సిలిండర్ రేట్లు 200 రూపాయలు తగ్గించడం ఇది ఎన్నికల డ్రామా అని ప్రజలు గుర్తించాలని అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మైథిలకు కొక్కిలకు గొడవలు జరుగుతుంటే హిందువుల మధ్యన క్రైస్తవుల మధ్యన కొట్లాటలు పెట్టి కేంద్ర బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తూ 300 మంది చనిపోయిన నరేంద్ర మోడీకి మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని అన్నారు.తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిది స్టాలిన్ సనాతన ధర్మం పైన మాట్లాడితే అలా మాట్లాడే హక్కు లేదని అంటారు బిజెపి నాయకులు 14వ శతాబ్దం నుండి సనాతన ధర్మానికి వ్యతిరేకంగా గౌతమ బుద్ధుడు జ్యోతిరావు పూలే, అంబేద్కర్, పెరియార్ రామస్వామి, నారాయణగురుస్వామి, కబీర్, గురునానక్ వీరందరూ కూడా సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పోరాడిన వాళ్లే అన్నారు దీనిని తెలుసుకోకుండా బిజెపి,ఆర్ఎస్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో ఉదయనిది స్టాలిన్ పై విమర్శలు చేయడం అంటే సూర్యుని పైన ఉమ్మేసినట్లే అని అన్నారు ఇప్పటికైనా బిజెపి నాయకులు జాగ్రత్తగా మాట్లాడటం నేర్చుకోవాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ఎండకు ఆ గొడుగు పట్టే విధానమని అన్నారు. మునుగోడు ఎన్నికలలో సిపిఎం సిపిఐ పార్టీలు లేకుంటే టిఆర్ఎస్ పార్టీకి మనుగడనేలేదని అన్నారు. ఆరోజు సిపిఎం పార్టీ నాయకత్వంతో భవిష్యత్తు ఎన్నికలలో కలిసే పోటీ చేద్దామని చెప్పి ముఖ్యమంత్రి కేసీఆర్ బిజెపి ప్రభుత్వంతో లోపాయి గారి ఒప్పందం కుదుర్చుకొని సిపిఐ సిపిఎం పార్టీలను విస్మరించడం తెలంగాణ సమాజానికి సిగ్గుచేటు అని అన్నారు. ఈ రాబోయే ఎన్నికలలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కురుమయ్య, చంద్రమౌళి, మీదిపేట రాజశేఖర్, జంగయ్య, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, కృష్ణయ్య, లలిత, రాధిక, సరిత, శ్వేత, శివ, రాజు, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి



**మొదటిపేజీ తరువాయి**

పార్టీ కార్యాలయంలో షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా పలు విభాగాల్లో పనిచేసి ప్రస్తుతం జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడుగా పని చేస్తున్నట్లు తెలిపారు.అనుక్షణం పార్టీని అంటిపెట్టుకొని పార్టీ అభివృద్ధికి దోహదం చేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ వస్తున్నానని, తెలంగాణ ఉద్యమ సమయంలో బిజెపి అధిష్టానం పిలుపు మేరకు ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకుపోవడంలో నావంతు పాత్ర కూడా ఉన్నందుకు గర్విస్తున్నట్లు ఆయన వివరించారు.కేసీఆర్ వంటి నిరంకుశ ముఖ్యమంత్రి ప్రభుత్వాన్ని ఎదిరించి ప్రజల వైపు నిలబడ్డ వ్యక్తిగా నాకు పార్టీ అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బి జె వై యం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్తాంకర్ శివాజీ కూడా షాద్ నగర్, కామారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ఆరెకటిక సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాలని, అందులో భాగంగా అవకాశం వున్న వద్ద టికెట్ కేటాయించాలని కోరినట్లు వివరించారు.



# శిల్పారామంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామం లో శ్రీకృష్ణాష్టమి పండుగ పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా జరిగాయి.గురువులు దుర్గేష్ నందిని,కుమారి ప్రణవి తుమ్మాటి,కుమారి సాత్వికల శిష్య బృందం గోవర్ధన గిరిధారి, కృష్ణశబ్దం, ముద్దుగారే యశోద, మరకతమణిమయ , సతులారా చూడరేయ్, కృష్ణాష్టకం, చిన్ని శిశువు , బృందావన తిల్లాన మొదలైన అంశాలను చిన్ని చిన్ని కృష్ణులు తో గోపికలు ప్రదర్శించన నృత్య ప్రదర్శన చూపరులను అమితంగా ఆకట్టుకున్నాయి.

# దేశ ప్రజలను ఐక్యం చేసిన భారత్ జోడో యాత్ర

- **టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్**
- **నర్సాపూర్ నియోజకవర్గంలో సంఘీభావ ర్యాలీ**





**పటాన్ చెరు(నర్సాపూర్)విశాలభారతి :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన భారత్ జూడో యాత్ర దేశ ప్రజలను ఐక్యం చేసిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్ అన్నారు. భారత్ జూడో యాత్రకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం నర్సాపూర్ నియోజకవర్గంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. టీపిసిసి ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, టీపిసిసి రాష్ట్రా అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నుండి అంభేధ్కర్ విగ్రహం వరకు కొనసాగింది.

ఈ సంధర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై సమర శంఖం పూరిస్తూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ దాదాపు 4081 కిలోమీటర్ల మేర తన పాదయాత్ర చేపట్టారని గుర్తు చేశారు. తన పాదయాత్ర ద్వారా రాహుల్ గాంధీ భారతదేశ ప్రజలను కుల, మత, వర్గాలకతీతంగా ఒకతాటికి పైకి తెచ్చారని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని గాలి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, కౌడిపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస రావు, వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహేష్ రెడ్డి, నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, రాధా కిషన్ గౌడ్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, నర్సింగరావు, లింగం, నర్సాపూర్ మండల ఉప్ప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్, జాతీయ మాల మహానాడు, జిల్లా యువజన అధ్యక్షులు దాడిగా నరేష్, శివంపేట్ మండల్ యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహ చారి, సీతారాం పూర్ మన్నే వెంకటెష్, తదితరులు పాల్గొన్నారు.






- **కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా జోడు యాత్ర**
- **విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్న వజ్రేష్ యాదవ్.**




**బోడుప్పల్,విశాలభారతి:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై సమర శంఖం పూరిస్తూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దాదాపు 4000 కిలోమీటర్ల మేర తన పాదయాత్రతో భారతదేశ ప్రజలను కుల,మత, వర్గాలకతీతంగా ఒకతాటికి పైకి తెచ్చిన మహానేత, భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ అని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓబీసీ డిక్లరేషన్ కో చైర్మన్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. భారత్ జోడో యాత్ర ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి. ఆధ్వర్యంలో బోడుప్పల్ లోని ఇందిరాగాంధీ చౌరస్తా నుంచి మేడిపల్లి చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తన జోడోయాత్ర ద్వారా దేశ ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై కనువిప్పు కలిగిస్తూ సగటున రోజుకు 30 కిలోమీటర్ల చొప్పున కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తూ దేశ ప్రజలను ఏకం చేసిన గొప్ప నాయకుడు కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ అన్నారు. రానున్న రోజుల్లో జొడో యాత్రను పూర్తిగా తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ఆదేశం మేరకు నిర్వహించే కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు ఒక సైన్యం లాగా పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలోమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి. బోడుప్పల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# సర్వాయి పాపన్న జీవితం ఆదర్శనీయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వెలిమలలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ
- శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

**పటాన్ చెరువిశాలభారతి :** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవితం నేటి తరాలకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘం వెలిమల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సుమారు 350 ఏళ్ల క్రితం ఆనాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మరాఠయోధుడు ఛత్రపతి శివాజీ సమకాలికులు తెలుగు గడ్డపైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను 6 నెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరులు అని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించడంతో పాటు చారిత్రక ట్యాంక్ బండ్ పై వారి విగ్రహాన్ని ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై త్వరలోనే సర్దార్ సవాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సుచరిత కొమరయ్య, శ్రీశైలం, బాబ్జి, ఉమేష్, మాజీ సర్పంచ్ రాజ్యం మహిపాల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, ఎక్సైజ్ శాఖ సిఐ సీతారామి రెడ్డి, గీత కార్మిక సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ప్రభుత్వ విప్ గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడ శ్రీ కృష్ణ దేవాలయంలో నిర్వహించిన శ్రీ కృష్ణ పరమాత్మ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, అరికెపూడి గాంధీ హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేసి,భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,హాఫీజ్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్దన్,బాబు మోహన్ మల్లేష్,మల్లేష్ యాదవ్, హరి పాల్గొన్నారు.




## సందడిగా 'లింబో' సినిమా షూటింగు..

**హైదరాబాద్,విశాల భారతి:** ఎస్.ఎస్.వి.క్రియేషన్స్ సమర్పించు సందేశాత్మక చిత్రం "లింబో" సినిమా షూటింగ్ నెల్లూరు జిల్లా బుచ్చి రెడ్డిపాలెం లోని అంజనాద్రి నగర్, కోదండ రామస్వామి దేవాలయం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. దీనితో ఆ ప్రాంతమంతా సందడిగా మారిపోయింది. ఇందులో నటీనటులుగా మురళీమోహన్ రాజు, శ్వేత, హరికృష్ణ, అహ్మద్, వెంకీ, అభి, చీదరాల చెన్నయ్య, ప్రశాంత్ రెడ్డి, పవన్ తదితరులు నటించారు. ఈ చిత్రానికి సాంకేతిక నిపుణులుగా కెమెరామెన్ వడ్డె వెంకటేష్, కోడైరెక్టర్ కువ్వారపు నాగేశ్వరావు, చిత్ర నిర్మాత కోడూరు శైలజ, సంగీతం అశోక్షన్లోకేష్ , సుధాకర్ రెడ్డి కె.మురళీమోహన్ రాజు దర్శకులుగా వ్యవహరించారు.



## ఉపాధ్యాయురాలు కవితను అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. జిన్నారం మండలం నుండి వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా బొల్లారం పబ్లిక్ స్కూల్ నుండి కరస్పాండెంట్ ప్రభు కుమార్ స్వరపరిచిన పాటను ఉపాధ్యాయురాలు కవిత పాడిన పాట అందరిని ఆకర్షించింది. ఉపాధ్యాయురాలు కవితను ఈ సందర్భంగాఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని పరామర్శించిన మంగ్లీ

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారి కుమారుడు శ్రీ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి గారి అకాల మరణం పట్ల ప్రముఖ గాయని మంగ్లీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నివాసంలో ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విష్ణు మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరువిశాలభారతి:** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లోఉన్న శ్రీ వినాయక దేవాలయం వద్ద శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ జన్మాష్టమి వేడుకలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు, బసవరాజు, శ్రీనివాస్ రావు, సత్యనారాయణ, రామాల రాజు, ప్రసాద్, గోపి, నాగబాబు, మూర్తి, వాసు, శర్మ, తదితరులు పాల్గొన్నారు.



## బిసి సంఘాల ఐక్యత కోసం కృషి చేస్తా

**భేరి రామచందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సంక్షేమం,వారి అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని బిసి సంఘాల ఐక్య వేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ అన్నారు. గురువారం బిసి సంఘాల నేతలు, విశ్వకర్మ సంఘం గౌరవ సలహాదారు మాణిక్యం చారి,కోశాధికారి ఆంజనేయులు చారి లతో కలిసి వారి అభివృద్ధి కోసం భవిష్యత్తులో కలిసి పనిచేసినందుకు చర్చించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రావాల్సిన దామాషా ప్రకారం రాజకీయ రంగాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, సామాజికంగా,విద్యాపరంగా, రాజకీయంగా,ఆర్థికంగా బీసీలు వెనుకబాటు గురవుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నుంచి అందే ఫలాలు బీసీ వర్గాలకు అందే విధంగా తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ చారి,సురేష్ చారి, అంబకృష్ణ చారి,నరేష్ చారి, గోపాల్ చారి,రాధాకృష్ణ చారి, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

- **పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి**
- **ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**పటాన్ చెరు /రామచంద్రాపురంవిశాల భారతి** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సహిత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకటరెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

**రామచంద్రపురం డివిజన్ పరిధిలో..**

శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ టౌన్ షిప్ లో గల శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సహిత మురళీకృష్ణ దేవాలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అశోక్ నగర్ లో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఆదర్శ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్

- **రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవు.**
- **షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** దేశంలోనే తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ అవతరించిందని, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమపథకాలు దేశంలో ఎక్కడా లేవని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామం మైనార్టీ నాయకులు, జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట్ గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని, ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేయాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు సనాతన ధర్మంపై దాడి కనిపిస్తలేదా?

**బీజేపీ ఎంపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ఫైర్**



**ఎల్బీనగర్, విశాల భారతి:** 'నా కంటే పెద్ద హిందువు ఎవ్వడూ లేడు' అంటూ బహు గొప్పలు పలికే సీఎం కేసీఆర్‌కు సనాతన ధర్మం మీద చేస్తున్న దాడి కనిపిస్తలేదా? అని బీజేపీ జాతీయ నేత, ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్ ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధి ఆర్కేపురంలో అందెల శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన 'మేరా మిట్టి మేరా దేశ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక ఇంటి నుంచి పిడికెడు మట్టి లేదా పిడికెడు బియ్యంను సేకరించి ఢిల్లీకి అమృత్ వనం ఏర్పాటుకు పంపుతామన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి భారతీయుడు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు , మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు మన భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను కొనియాడుతుంటే, కొంతమంది కుహునా వాదులు మన సనాతన ధర్మం మీద విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి వారికి ఓటు అనే బ్రహ్మాస్త్రం తో బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ సహా దేశ సేవ చేసిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులను గజమాలతో సత్కరించారు. అనంతరం గడప గడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బెక్కరి జనార్దన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు (అర్బన్) సామ రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, జిల్లా నాయకులు పిట్ట ఉపేందర్ రెడ్డి, బాణాల ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు ముంతా రాములు, సిద్ధూ ముదిరాజ్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# బహుజన కింగ్ సర్వాయి పాపన్న గౌడ్

- **జమీందారుల అరాచకాలపై పోరాడిన మహనీయుడు**
- **ఎక్సైజ్ క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్ గౌడ్**
- **వనస్థలిపురంలో పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ**

**ఎల్బీనగర్, విశాల భారతి:** జమీందారుల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని ఎక్సైజ్ క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన పేదల రాజు అని కొనియాడారు. వనస్థలిపురం సాహెబ్ నగర్ కాలనీలో ఉన్న బతుకమ్మ కుంట వద్ద సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన మహనీయుడు అన్నారు. ఆయన అంతర్జాతీయంగా కూడా ఎంతో ఖ్యాతి గడించారన్నారు. పాపన్న వీరత్వానికి గుర్తుగా లండన్ మ్యూజియంలో విగ్రహాన్ని పొందుపరిచారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 33 కోటలను జయించిన మహనీయుడు పాపన్న గౌడ్ అన్నారు. కానీ ఆయన ఏనాడు రాజ భోగాలను అనుభవించలేదన్నారు. చాకలి ఐలమ్మ , సురవరం ప్రతాప్ రెడ్డి, పండుగ సాయన్న , కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులు కులమతా కుల మతాలకతీతంగా సేవ చేశారన్నారు. వారిని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా స్మరించుకుంటుందన్నారు. పాపన్న జయంతి, వర్ధంతిని అధికారంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుంటే కొందరు దుర్మార్గులు ఓర్వలేక కుట్రలు చెప్పు పన్నుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, ఈశ్వరమ్మ యాదవ్, కొత్త రామ్, మహేశ్వర్ గౌడ్, కొత్త శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా గ్యార సురేష్ మాదిగ



**షాద్ నగర్ ,విశాలభారతి:** ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కొనాయిపల్లి గ్రామానికి చెందిన గ్యారసురేష్ మాదిగ ఎంపికయ్యారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి తీగల ప్రదీప్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గ్యార సురేష్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించిన ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు, నానియామకానికి సహకరించిన ఎంఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ కు,ఎమ్మార్పిఎస్,ఎం ఎస్ పి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.నామీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం ద్వారా నాలో మరింత బాధ్యత పెరిగిందని, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాతితో పాటు పీడిత ప్రజానీకం కోసం ఎల్లవేళలా సేవ చేస్తానని తెలిపారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
శుక్రవారం,
08 సెప్టెంబర్ 2023
హైదరాబాద్





# ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి
- 'వాడ వాడకు కాంగ్రెస్.. గడప గడపకు జేపీఆర్'
- నాగోల్‌చౌరస్తా నుంచి ప్రజా చైతన్య యాత్ర షురూ
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిపై కామెంట్స్

**ఎల్బీనగర్, విశాల భారతి :** ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎల్బీనగర్‌నియోజకవర్గంలో ప్రజల చైతన్యం కోసం, ప్రతి డివిజన్ లో సమస్యల పరిష్కారం కోసం గురువారం నాగోల్‌చౌరస్తా నుంచి 'ప్రజాచైతన్య యాత్ర పాదయాత్ర'ను చేపట్టారు. ముందుగా చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్థానిక నాయకులతో కలిసి నాగోల్, బండ్లగూడ, 58 సర్వే నెంబర్, ఆనంద్ నగర్, మల్లికార్జున నగర్, అయ్యప్ప కాలనీ, చాణిక్యపురి లలితా నగర్, సాయి నగర్, వెంకటరమణ, కాలనీ శ్రీ సాయి నగర్, పలు కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి డివిజన్ లో నెలకొన్న సమస్యలను లేవనెత్తడానికి , ప్రజల కష్టాలు తీర్చడానికి పాదయాత్ర మొదలు పెట్టానని తెలిపారు. నాగోల్ డివిజన్ లో ఏ కాలనీలో చూసినా సమస్యలకు నిలయాలుగా మారాయని, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయనవి మాటలు తప్పా చేతలు శూన్యమని ఎద్దేవా చేశారు. డివిజన్ పరిధిలోని నాగోల్, బండ్లగూడ ,ఫత్తుల్లా గూడ, చెరువుల సుందరీకరణ పూర్తి స్థాయిలో జరగలేదన్నారు. బండ్లగూడ, నాగోల్ చెరువులకు వచ్చే వరద నీరు పోవడం కోసం మొదలు పెట్టిన ఎస్ఎన్‌డీపీ పనులు ఇంకా పూర్తి కాలేదని, దీంతో నాగోల్ గ్రామంలో 8 కాలనీల ప్రజలు గత ఆరు నెలల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. అయ్యప్ప కాలనీ మల్లికార్జున నగర్ లో వరద ముంపునకు నేటికీ శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. నాగోల్‌ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రతిపాదనను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అట్టకెక్కించారని జేపీఆర్‌ఫైర్ అయ్యారు. డివిజన్ పరిధిలో ఆనంద్‌నగర్, బండ్లగూడలోని గోపాలకృష్ణాపురం ఓపెన్ జోన్ సమస్య ఉందని కాలనీవాసులు ఎమ్మెల్యేకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఆయన పట్టనట్లే వ్యవహరిస్తున్నారన్నారు. వీటితో అనే కాలనీల్లో వరదనీరు నిలవడం, దోమల బెడద , చెరువుల కబ్జా సమస్య ఇలా అనేక సమస్యలు ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతోందని, నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సమస్యలను కాంగ్రెస్ పార్టీ హయంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు ఎర్రంబెల్లి సతీష్ రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమిడి రామకృష్ణారెడ్డి, గణేశ్ రెడ్డి, మెరుగు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

- జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి
- బీజేపీ ఎన్నికల కమిటీకి దరఖాస్తు



**ఎల్బీనగర్, విశాల భారతి :** బీజేపీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి పార్టీ ఎన్నికల కమిటీకి దరఖాస్తు చేశారు. గురువారం ఆయన పార్టీ కార్యకర్తలు, అనుచరులతో కలిసి నాంపల్లిలోని రాష్ట్రకార్యాలయానికి వెళ్లారు. అసెంబ్లీ దరఖాస్తుల స్వీకరణ ఇన్‌చార్జిలు మాజీ ఎమ్మెల్సీ మార్గం రంగారెడ్డి, దాసరి మల్లేశ్‌కు తన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2009 లో గ్రేటర్ ఎన్నికలలో మహిళా రిజర్వేషన్ లో కార్పొరేటర్ గా కొప్పుల లత ను గెలిపించానని, తిరిగి 2019 గ్రేటర్ ఎన్నికలలో మన్సూరాబాద్ కార్పొరేటర్ గా తాను విజయం సాధించానని తెలిపారు. 1995 నుంచి క్రియాశీలంగా ప్రత్యక్ష రాజకీయాలలో ఉంటూ ప్రజలకు సేవచేస్తున్నానన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాల ద్వారా కేసులు నమోదైనా, నిర్భయంగా ప్రజా సంక్షేమ కోసం పాటు పడుతున్నానన్నారు. ప్రజాక్షేత్రంలో కరోనా మహమ్మారి కష్టకాలంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించి, నిస్వార్థంగా ఆర్థిక సహాయాలు చేసి ప్రజలకు కష్టకాలంలో వారికి తోడుగా నిలిచానని తెలిపారు. ఎల్బీనగర్ అసెంబ్లీ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని తనకు టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ను అడ్డుకునే దమ్ము కాంగ్రెస్, బిజెపిలకు లేదు

- మంత్రి మల్లారెడ్డి
- బిఆర్ఎస్ లో లక్ష్మపూర్ గ్రామస్థులు

**మేడ్చల్,విశాలభారతి:** తెలంగాణ ఉద్యమకారుడు మంద స్వామి ఆధ్వర్యంలో మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామస్థులు బాలేష్, చక్రపాణి, పాండు, సదా, భాస్కర్, అర్జున్, సాయి కుమార్,ముత్యాలు,సాయికుమార్ , కరుణాకర్ తదితరులు మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి బిఆర్ఎస్ ను అడ్డుకునే దమ్ము కాంగ్రెస్, బిజెపి లేదన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో తను ఉన్నంత వరకు ఏ పార్టీ ని కూడా ప్రజలు దరిచేరనివ్వరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి, మురళి గౌడ్, ఎంపీటీసీ నాగరాజ్, చంద్రకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.



# పాలకుర్తిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- డీజే పాటలతో పల్లకీ సేవలతో అలరించిన యాదవులు
- ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టిన యాదవ యువకులు



**పాలకుర్తి , విశాల భారతి:** శ్రీ కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా లో పెద్దగొల్ల సలేంద్ర, సోమన్న, యాదవుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తోంది. అయితే యాదవులు ఉట్టి కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నులవిందుగా గ్రామంలోని యువతి యువకులు, పెద్దలు పిల్లల మధ్య కేరింతలతో ఒక స్తంభాన్ని ఏర్పాటు చేసి కుమ్మరి కుండాతో తయారు చేసిన ఉట్టిని కట్టగా ఆ ఉట్టిని యువకులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆ స్తంభాన్ని ఎంతో కష్టంగా ఎక్కి ఆ ఉట్టిని కొడతారు అనంతరం యువకులు యాదవులు డిజె పాటలతో ఆట పాటలతో, యువలకుల కేరింతలతో,డప్పుచప్పుల తో ఆనందంతో విధివిధినా పురవీధుల్లో తిరుగుతూ ఆనంద హేలులతో ఉత్సాహంగా ఎంతో వైభవంగా ముగిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దగొల్ల.చిలువేరి. గట్టయ్య,యుగేందర్ చిలువేరి.సోమనర్సయ్యసలేంద్ర.శ్రీను,కత్తుల సోమన్న,కత్తుల గణేష్,శరత్ నరేష్ చిలువేరి గణేష్ సలేంద్ర.రామన్న,యాదవులు పాల్గొన్నారు.